తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 15 మార్చి 2026 | పేజీలు : 8



Follow :

# వీధి వ్యాపారులతో ట్రాఫిక్ అంతరాయం

- వీధి వ్యాపారుల నుంచి అద్దె వసూలు చేస్తున్న దుకాణదారులు
- ట్రాఫిక్ సమస్యతో ప్రమాదానికి గురవుతున్న వాహనదారులు
- ట్రాఫిక్ సమస్యను పరిష్కరించని అధికారులు



**మణుగూరు, మార్చి 14 (జనంసాక్షి):** మణుగూరు మండలంలో విచ్చలవిడిగా వీధి వ్యాపారులు, రహదారులను ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ప్రధాన కూడళ్లలో రహదారులపై తోపుడుబండ్లపై వ్యాపారాలు చేస్తున్నారు. వాటిని కొనడానికి వచ్చే వినియోగదారులు వారి వాహనాలు నిలుపుదల చేయడం వల్ల రహదారులు ఇరుకై ప్రమాదాలకు దారితీస్తుంది. ప్రధాన రహదారికి ఇరువైపులా సైడ్ కాలువలు దాటి ఉండాల్సిన దుకాణాలు వీధి వ్యాపారుల గిరాకీ కోసం ఒకరి కంటే ముందు ఒకరని రహదారిని పూర్తిగా ఆక్రమిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.. పన్నులు వసూలు చేయడానికి మున్సిపల్ అధికారులు చలానా వేయడానికి పోలీసులు తప్ప ఈ సమస్యకు పరిష్కారం చూపడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోపం ఎక్కడుంది. అధికారులదా ? లేక ప్రజలదా ..?అనే ప్రశ్న అందరి మదిలో కదులుతున్న అతిపెద్ద సమస్య.. మణుగూరు కి ఎంతోమంది అధికారులు వస్తున్నారు పోతున్నారు కానీ సమస్య పరిష్కారం కావడం లేదు. దీంతో ఎంతోమంది రహదారులకు బలైపోతున్నారు ఇంకెంతమంది అంగవైకల్యంతో చస్తూ బతకాలి... చిన్న సమస్యతో చదివేస్తున్న ఎంతోమంది జీవితాలు.. మార్పు ఎవరో ఒకరి నుంచి మొదలవుతుంది.. అది అందరి జీవితాలకు వెలుగునిస్తుంది...

**దుకాణాదారులు అద్దె వసూలు:**

ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణదారులు దుకాణం ముందు ఫుట్ పాత్ లపై వ్యాపారాలు చేస్తున్న వారి నుంచి రూ. వెయ్యి నుంచి మూడు వేల వరకు అద్దె వసూలు చేస్తున్నారు. రహదారులు, ఫుట్ పాత్ లు ప్రభుత్వ ఆస్తులు ఆ ప్రాంతంలో వ్యాపార లావాదేవీలు జరపడం తప్పు.. అలా జరిపిన వారి నుంచి డబ్బులు వసూలు చేసిన చట్టరీత్యా నేరం.. దీనిని అతిక్రమిస్తే మున్సిపాలిటీ, పోలీసులు అధికారులు తీసుకునే చర్యలకు వీరు పూర్తి బాధ్యత వహించాల్సిందే. అయినా అధికారులు చర్యలు తీసుకోలేక విఫలమవుతున్నారు.

**నిరుపయోగంగా మార్కెట్ నిర్మాణం:**



గత ప్రభుత్వం హయాంలో రూ. కోట్లాది నిధులు వెచ్చించి సమీకృత మార్కెట్ల నిర్మాణం చేపట్టారు. నిధుల సమస్యలతో అందుబాటులోకి రాలేదు దీంతో ప్రజాధనం వృధా.. నిర్మించిన కట్టడాలు సంరక్షణ లేక బీటలు వారుతున్నాయి. నిరుపయోగంగా ఉన్న భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. వెంటనే అధికారులు స్పందించి తాత్కాలిక ఏర్పాటు చేయాలి.

**- గడ్డం వెంకటేశ్వర్లు.**
**స్థానికులు మణుగూరు**

**వీధి వ్యాపారులకు స్థలం కేటాయించాలి:**



వీధి వ్యాపారుల జీవనోపాదుల చట్టం 2014 ప్రకారం ప్రతి మున్సిపాలిటీలో వారికి ప్రత్యేకంగా విక్రయ జోన్లు ఏర్పాటు చేయాలి. ఎంపిక చేసిన ప్రాంతాల్లో వెండింగ్ నాన్ వెన్నింగ్ జోన్లలో వారికి ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలి. రహదారుల పక్కన ఖాళీగా ఉన్న ప్రదేశాలలో ప్రభుత్వ కార్యాలయాల ముందు చిన్న షెడ్లు ఏర్పాటు చేస్తే ఈ సమస్య తలెత్తదు..

**- దుర్గ్యాల సుధాకర్**
**మణుగూరు సిపిఐ పట్టణ కార్యదర్శి.**

మణుగూరు మండలంలోని వీధి వ్యాపారుల వల్ల తలెత్తుతన్న ట్రాఫిక్ సమస్యను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.





## కల్లూరులో ముమ్మరంగా కొనసాగుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికా అభివృద్ధి పనులు

### మున్సిపల్ 4వ వార్డ్ లో పారిశుధ్య పనులనుపరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

కల్లూరు మార్చి 14 (జనంసాక్షి)
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల్లో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పలు గ్రామాల్లో ముమ్మరంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. శనివారం కల్లూరు మండలంలో పర్యటనకు విచ్చేసిన సత్తుపల్లి నియోజకవర్గం మిగతా 2లో

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ





**కల్లూరు మార్చి 14(జనంసాక్షి)** కల్లూరు పట్టణంలోని జెమేమియా మసీద్ ఆవరణలో ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ హాజరై, మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, పలువురు ముస్లిం పెద్దలతో కలిసి నిరుపేద ముస్లిం కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రంజాన్ తోపాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు ,సోదర భావానికి నిదర్శనం అన్నారు. రంజాన్ పండుగను పేద ముస్లిం కుటుంబాలు కూడా ఆనందంగా కుటుంబ సమేతంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తోపా అందిస్తున్నట్లు తెలిపారు. పవిత్రరంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ ఆధ్యాత్మిక భక్తి భావంతో ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేస్తున్న ముస్లిం కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, చేతివృత్తులు, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. అనంతరం ముస్లిం మైనార్టీ మహిళలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, మున్సిపల్ కమిషనర్, రామ దుర్గా రెడ్డి, స్థానిక ఎస్సై దిద్దుకూరి హరిత, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, ఆళ్లకుంట నరసింహారావు, శీలం కృష్ణారెడ్డి,కల్లూరు పట్టణ అధ్యక్షులు ఉస్మాన్, ముస్లిం మైనార్టీ నాయకులు , ఎండి హనీఫ్ ,తురాబ్ అలీ, షేక్ బాజీ భాయ్ , సయ్యద్ అలీ, షేక్ బాబు హుస్సేన్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ముమ్మరంగా కొనసాగుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికా అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయిదయానంద్, మున్సిపాలిటీపరిధి సాల్గవ వార్డ్ లో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను, అంతర్గత రహదారులు, వాటర్ సప్లై, డ్రైనేజీ కాలువలను పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ ఆధ్వర్యంలో వార్డులలో జరుగుతున్న పనుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, కల్లూరు మున్సిపాలిటీ సమగ్రఅభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలులో ప్రజల సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కారం లభిస్తుంది అన్నారు. 4వ వార్డులో పనులు అద్భుతంగా జరుగుతున్నాయని , మిగిలిన పనులు త్వరలో పూర్తి చేయాలి అని ఆదేశించారు. స్థానిక ప్రజలను చిరునవ్వులతో పలకరిస్తూ యోగక్షేమాలు , సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కౌన్సిలర్ లు అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు తమ వంతు బాధ్యతగా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి కమిషనర్ రామ దుర్గా రెడ్డి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్స్ భూక్య రాంబాయి ఉబ్బన్న రాంబాబు, కాంగ్రెస్ నాయకులు శీలం కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ , యూత్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, రాహుల్ ప్రియాంక సేన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హబీబ్, యువజన నాయకులు రవికుమార్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ మున్సిపాలిటీ సిబ్బంది ప్రజలు తదితరు పాల్గొన్నారు.

# వర్గ రహిత సమాజాన్ని నిర్మించేది మార్క్సిజమే

## సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు



**సూర్యాపేట (జనంసాక్షి):**
వర్గ రహిత సమాజాన్ని నిర్మించేది మార్క్సిజమేనని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో దోపిడీ నుండి కార్మిక వర్గం విముక్తి చెందాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థ రద్దు అవ్వాలని, సోషలిస్ట్ సమాజంను నిర్మించాలని చెప్పిన సిద్ధాంతకర్త కార్ల మార్క్స 143వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ కార్ల్ మార్క్స మానవ శ్రమ సృష్టించిన సంపదకు శ్రమే కారణమని అన్నారు. ఉత్పత్తి సాధనాలు ఎవరి చేతుల్లో ఉన్నాయో వారే అదనపు విలువని లాభాల పేరుతో అనుభవిస్తున్నారని , కార్మిక వర్గం శ్రమజీవులుగా ,దోపిడీకి గురయ్యే వారుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమ దోపిడీ విముక్తి సిద్ధాంతాన్ని మార్క్స తన పెట్టుబడి గ్రంథం ద్వారా అదనపు విలువ సిద్ధాంతాన్ని సమాజం ముందు పెట్టారన్నారు. వర్గ సమాజంలో దోపిడీ రహిత సమాజం కోసం కార్మిక వర్గం పోరాడాల్సి ఉంటుందని, సమానత్వ సమాజం కోసం కార్మిక వర్గ పోరాటాలు ఉత్తేజవంతంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సిద్ధాంతాన్ని నేర్చుకోవడం, దానికి అనుగుణమైన ఆచరణాత్మక పోరాటాలు నిర్వహించడం కార్మిక సంఘాల బాధ్యత అని అన్నారు. కార్మిక వర్గ నాయకత్వాన పెట్టుబడిదారీ వ్యతిరేక పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు. యుద్ధ వ్యతిరేక పోరాటాన్ని కార్మికులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కె.సూర్యం, ఎస్ఎల్ పద్మ, జాతీయ ఉపాధ్యక్షులు వి.కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొడ్డలి నరసయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదతరగతి పరీక్షలు



పెద్దవూర (జనంసాక్షి):
మండలంలో పదవ తరగతి పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి తరి రాములు తెలిపారు. మండలం రెండు పరీక్ష కేంద్రాలలో 383 విద్యార్థులకు గాను 379 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని,4 గురు గైర్హాజరు అయ్యారని తెలిపారు. పరీక్ష కృంద్రాలలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశామని పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు పెద్దవూర ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

# ఘనంగా లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భూదాన్ పోచంపల్లి, మార్చి 14 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. లీడేల్ లూమినారియా 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ హైదరాబాద్‌కే పరిమితమైన కార్పొరేట్ విద్యను పోచంపల్లికి తీసుకువచ్చి నాణ్యమైన విద్య అందిస్తున్న కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ, స్కూల్ చైర్మన్ కర్నాటి శ్రావణ్ కుమార్‌ను ఆయన అభినందించారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా విద్యార్థులకు బోధించడం అభినంద నీయమన్నారు. స్కూల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించడంలో లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎప్పుడూ ముందంజ లో ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత సంద్ర సుధీర్, స్కూల్ అడ్వైజర్ రాధా, పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్, పాక మల్లేష్, వ్యాపారవేత్త సీతా హరిప్రసాద్, ప్రిన్సిపాల్ కాశీనాథ్, మేనేజర్ మురళి, పర్యవేక్షకులు మహమ్మద్ ఆజం, ఎర్ర జగన్, అధ్యా పకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**సూర్యాపేట(జనంసాక్షి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కేంద్రంలోని శ్రీసాయి త్రివేణి డిగ్రీ అండ్ పిజీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాలులో ఆ కళాశాల ఫేర్వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. ఉన్నతమైన ప్రణాళికతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. గత 32 సంవత్సరాలుగా సూర్యాపేట పట్టణంలో విద్యారంగంలో సేవలు అందిస్తున్న సంస్థ తమ కళాశాల అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దిర్శనపు అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

- 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
- రెండు రోజులపాటు కొనసాగనున్న టీయుసీఐ రాజకీయ శిక్షణాతరగతులు




**సూర్యాపేట (జనంసాక్షి):**
రెండు రోజులపాటు జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు శనివారం సూర్యాపేటలో ప్రారంభమయ్యాయి. టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు కె.సూర్యం అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ అమరులకు నివాళి సందేశాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా టీయుసీఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ ప్రారంభోపన్యాసం చేస్తూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తున్నామని అన్నారు. పీఎం మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. విబిజి రామ్ జి పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, రాజన్న, రామయ్య, హన్మేష్, వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముత్తెన్న, యాకుబ్ షావలి, ప్రవీణ్ రాష్ట్ర కోశాధికారి కిరణ్,రాష్ట్ర నాయకులు రాజేశ్వర్, సుధాకర్, రాము, మధుసూదన్, పుల్లన్న, నరసింహ, రామ్ లక్ష్మణ్, శివకుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొడ్డలి నర్సన్న, సయ్యద్ హుస్సేన్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం నగరానికి ఆధ్యాత్మిక ప్రతీకగా నిలిచిన స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం (గుట్ట) ఆలయ చైర్మన్‌గా ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించడం జిల్లాలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సేవా భావంతో, వినయంతో, సమాజానికి అంకితమైన వ్యక్తిత్వంతో ఆయన ఈ బాధ్యతలు చేపట్టడం భక్తుల్లోనూ, ప్రజల్లోనూ విశ్వాసాన్ని నింపుతోంది. సామాజిక సేవ, వైద్య రంగం, యువతకు మార్గదర్శకత్వం, క్రీడా అభివృద్ధి.. ఇలా అనేక రంగాల్లో తన సేవలతో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఖమ్మం జిల్లాలో ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ఇప్పుడు స్తంభాద్రి గుట్ట ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆధ్యాత్మిక సేవకు కూడా కొత్త దిశను చూపనున్నారు.

# స్తంభాద్రిగుట్టకు సేవామూర్తి నాయకత్వం

- యువతకు మార్గదర్శకం.. క్రీడలకు ప్రోత్సాహం
- ప్రతి రంగంలో తనదైన ముద్ర వేసిన ప్రజాసేవకుడు

## వైద్య సేవలు.. సమాజ సేవకు కేరాఫ్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

సుభాన్ (ఖమ్మం, జనంసాక్షి)

సమాజ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించే డాక్టర్ ప్రదీప్ కుమార్ యువతను సరైన మార్గంలో నడిపించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఈ లక్ష్యంతో ఆయన యువం ఫౌండేషన్‌ను స్థాపించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల్లో యువతకు ప్రేరణనిచ్చే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వ్యక్తిత్వ వికాసం, సేవా కార్యక్రమాల ద్వారా యువతలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తున్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత స్థాయిని చేరాలని యువతకు స్ఫూర్తినిస్తున్నారు.

### క్రీడాభివృద్ధికి అంకితభావం

సమాజ సేవతో పాటు క్రీడారంగంపైనా డాక్టర్ ప్రదీప్ కుమార్ ప్రత్యేక దృష్టి పెట్టారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ఆయనకు ఎంతో ఇష్టం. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జిల్లాలో క్రీడలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ యువ ప్రతిభను వెలికి తీయాలని ఆయన సంకల్పం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైన అవకాశాలు కల్పించాలనే దిశగా ఆయన కృషి చేస్తున్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ సభ్యుడిగా సైతం ఆయన సేవలు అందిస్తున్నారు.

### రాజకీయాలకు అతీతమైన వ్యక్తిత్వం

రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తన వ్యక్తిత్వంతో అన్ని పార్టీలకు అజాతశత్రువుగా నిలిచారు. తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ ప్రజల మధ్య సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. రాజకీయ భేదాలకు అతీతంగా సమాజానికి సేవ చేయడం ఆయన లక్షణం. అందుకే జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఆయనను గౌరవంతో చూస్తున్నారు.

### దైవభక్తి - సేవా మార్గం

సమాజ సేవలో ముందుండే డాక్టర్ ప్రదీప్ దైవభక్తిలోనూ అంతే నిబద్ధత కలిగి ఉన్నారు. అనేక ఆలయాలు, మసీదులు, చర్చి నిర్మాణాలకు విరాళాలు అందిస్తూ ఆధ్యాత్మిక సేవలోనూ భాగస్వామ్యమవుతున్నారు. మతసామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలకు సహకరిస్తున్నారు. ఆయన దృక్పథం సేవా భావం, ఆధ్యాత్మికత కలిసిన సమన్వయానికి ఉదాహరణగా నిలుస్తోంది.

### ఖమ్మం యువతకు యూత్ ఐకాన్

సేవా తపన, వినయం, నాయకత్వం.. ఈ మూడు లక్షణాలు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌ను ఖమ్మం యువతకు యూత్ ఐకాన్‌గా నిలబెట్టాయి. వైద్య రంగంలోనూ, సామాజిక సేవలోనూ, క్రీడారంగంలోనూ ఆయన చూపిస్తున్న కృషి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆయన జీవితం యువతకు ఒక సందేశంలా ఉంది. సమాజానికి సేవ చేయాలనే సంకల్పం ఉంటే ప్రతి రంగంలో మార్పు తీసుకురావచ్చని నిరూపిస్తున్నారు.

### వైద్య సేవలో మానవత్వం

పిల్లల వైద్య నిపుణుడిగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ఆయన చూపుతున్న అంకితభావం అనేకమందికి ఆదర్శంగా నిలుస్తోంది. ముఖ్యంగా తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత వైద్యం అందించడం ఆయన సేవా మనసుకు ప్రతీక. ఈ చిన్నారుల కోసం ప్రత్యేక వైద్య సహాయం అందించడమే కాకుండా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారు. అనేక కుటుంబాలు ఆయనను వైద్యుడిగానే కాకుండా ఒక రక్షకుడిగా భావిస్తున్నాయి.





### స్తంభాద్రి గుట్టకు కొత్త దిశ

స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ నాయకత్వంలో ఆలయ అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందని భక్తులు ఆశిస్తున్నారు. ఆధ్యాత్మిక సేవ, సమాజ సేవ, ప్రజాహితం ఈ మూడు విలువలను కలిపి స్తంభాద్రి గుట్ట ఆలయాన్ని మరింత మహిమాన్వితంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో ఆయన ముందుకు సాగుతున్నారు. సేవ, వినయం, దైవభక్తి కలిసిన వ్యక్తిత్వం.. అదే డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్. ఖమ్మం జిల్లాకు ఆయన ఒక గర్వకారణం మాత్రమే కాదు, సమాజానికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు.



# ఆందోత్సవాలతో స్మార్ట్ కిడ్జ పాఠశాల వార్షికోత్సవ సంబురం

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయం: నగర మేయర్ పునుకొల్లు నీరజ

## అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో హోరెత్తిన విద్యార్థుల నృత్యాలు

**ఖమ్మం, మార్చి 14, (జనంసాక్షి) :**
స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 14వ వార్షికోత్సవం పాఠశాల మైదానంలో శనివారం అత్యాధునిక డిజిటల్ వెలుగుల్లో సంబురంగా జరిగింది. తొలుత విద్యార్థుల స్వాగత నృత్యంతో అతిధులను, తల్లి దండ్రులను ఘనంగా ఆహ్వానించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించి అధ్యక్ష ఉపన్యాసం చేశారు. తమ పాఠశాల గత 14 సంవత్సరాలుగా విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ఎక్స్పో , ఒలింపియాడ్ లు తదితర అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో తమ పాఠశాలకు ఎక్సలెన్సీ పురస్కారం లభించడం పాఠశాల పనితీరుకు దర్పణంగా నిలిచిందన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చి దిద్దుతున్నామ న్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ముఖ్య అతిథి నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ చిన్నారులను స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దడం అభినందనీయం అని పేర్కొన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక బహుమతులను సొంతం చేసుకోవడం వారి ప్రతిభకు దర్పణంగా నిలిచిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుల్లో ఎదిగేందుకు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలను ఎంపిక చేసుకోవడం హర్షనీయమన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య గత సంవత్సర కాలంలో పాఠశాలలో జరిగిన కార్యక్రమాల వివరాలతో పాఠశాల నివేదికను సభలో సమర్పించారు. ఈ వార్షికోత్సవంలో మరో అతిధి స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు , పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హుషారుగా పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో , గ్రాడ్యుయేషన్ డే, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధులు బహుమతి ప్రధానం చేశారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన జానపద , సాంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలు, లఘు నాటికలు హోరెత్తించాయి. అఖండ, కంగువా, నరసింహ స్వామి అవతారం,సమ్మక్క












సారక్క నృత్యం సబికులను మంత్రముగ్ధులను చేశాయి. నూతన ఒరవడితో వినూత్నంగా డిజిటల్ లైట్ల వెలుగు జిలుగులతో నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం అందరిలో ఉత్సాహాన్ని నింపింది.



# పొదిల విజయలక్ష్మికి ఘన నివాళులు

**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**
నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొదిల రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మి శుక్రవారం దివంగతుల య్యారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, కాపు జేఏసీ ఛైర్మన్ చందు జనార్ధన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు తదితర ప్రముఖులు శనివారం ఉదయం వారి స్వగ్రామం ముదిగొండ మండలం ఖానాపురంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. స్వర్గీయ విజయలక్ష్మి అంతిమయాత్రలో పార్థివదేహాన్ని ఉంచిన పాడెను రవిచంద్ర, గాంధీ, తదితర ప్రముఖులు మోసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. దివంగత విజయలక్ష్మి భర్త దేవేందర్, కుమారుడు రవికుమార్,కుమార్తె శైలజ, వారి కుటుంబ సభ్యులను రవిచంద్ర, గాంధీ, నాగేశ్వరరావు, జనార్ధన్, రామారావు, పోలీస్ అధికారులు రామోజీ రమేష్,సాధుల సారంగపాణి, ఎక్సైజ్ శాఖ అధికారి దండి శ్యామ్, , సీనియర్ జర్నలిస్ట్ కురాకుల గోపి తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బీఆర్ఎస్ నేత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పరామర్శ



**బూర్గంపహాడ్ మార్చి 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాకకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్రెడ్డి తండ్రి మోహనరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. శనివారం ఆయన సంస్మరణ సభకు మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత రామకొండారెడ్డి దంపతులు హాజరై మోహనరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంస్మరణ సభలో పాల్గొని రాజశేఖరరెడ్డికి ధైర్యం చెప్పారు. సంస్మరణ సభకు హాజరైన వారిలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, తాళ్లగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, పంగి సురేష్, చట్టు ఆంజనేయులు, దాసరి మోహన్, సానికొమ్ము రామచంద్రారెడ్డి, యారం వెంకటరెడ్డిలతో పాటు కర్రి రాజేంద్రప్రసాద్, మువ్వా వెంకటేశ్వర్లు ఉన్నారు.



# స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(గుట్ట)కు నూతన ఛైర్మన్‌గా డా. కూరపాటి ప్రదీప్ కుమార్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (గుట్ట) చైర్మన్‌గా ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శనివారం ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా ఎండోమెంట్ అధికారి సమత, ఈవో జగన్మోహన్ రావు సమక్షంలో ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి దేవస్థానం చైర్మన్‌గా డా. ప్రదీప్ కుమార్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడి, మంగళ వాయిద్యాల నినాదాలతో భక్తిమయంగా మారాయి. దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులుగా కర్నాటి రాధిక, చిన్ని మధుసూదన్ రావు, చల్లా మధుసూదన్ రావు, మోర్ల శ్రీనివాస్, మందడపు సాయి వెంకటకృష్ణ, కొల్లా నాగేందర్, చారుగుండ్ల రవికుమార్, పంతం సీతారాములు, శనగవరపు ప్రసాద్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కూరపాటి ప్రదీప్ కుమార్ బాధ్యతల స్వీకార మహోత్సవం సందర్భంగా గుట్టపై పండుగ వాతావరణం నెలకొంది.

# శాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**చంద్రుగొండ, మార్చి 14 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చంద్రుగొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు 134 మంది రాస్తుండగా అయ్యన్నపాలెం సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా మొదటి రోజు తెలుగు పరీక్ష కు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 140 మంది గాను 136 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలకుండా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలకు చుట్టుపక్కల 144 సెక్షన్ విధించారు. పరీక్షా కేంద్రాలలో మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు.

# కార్పొరేషన్ ద్వారా ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందించాలి



**కల్లూరు మార్చి 14(జనంసాక్షి)**
కార్పొరేషన్ ద్వారా ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందించాలని మెడికల్ కాంట్రాక్ట్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేము రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శనివారం జరిగిన ఆసుపత్రి కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలను అందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. అరకొర వేతనాలతో పనిచేస్తూఆసుపత్రి స్వచ్ఛతకు చిహ్నంగా అండగా కార్మికులు నిలుస్తున్నారని పేర్కొన్నారు ప్రభుత్వ వైద్య రంగంలో ఏజెన్సీల విధానం ద్వారా వేతనాలు అందిస్తున్నారని దీనివలన ఏజెన్సీల కాంట్రాక్ట్ లు లబ్ధి పొందుతున్నారని దీని ద్వారా కాంటాక్ట్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నేరుగా కార్మికుల ఖాతాల ద్వారా వేతనాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ నాయకులు దామాల దయాకర్ రావు ఆసుపత్రి కార్మిక సంఘ నాయకులు వంశీ ,కృష్ణ, సురేంద్ర, నాగమణి, సత్యవతి, రమాదేవి, కోటేశ్వరి, జాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం సిగ్గుచేటు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి



**బూర్గంపహాడ్ మార్చి 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఐటీసీ అధికారులు ప్రోటోకాల్ విషయంలో అందరినీ ఒకేలా గుర్తించాలని, మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం సర్పంచ్ విషయంలో ఐటీసీ అధికారులు ప్రోటోకాల్ పాటించక పోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఐటీసీ అధికారులతో చర్చలు జరిపి రూ.50లక్షలు సైడ్ డ్రైన్ నిర్మాణాల కోసం సీఎస్ఆర్ నిధులు తీసుకువస్తే బీఆర్ఎస్ సర్పంచ్ అనే ఉద్దేశ్యంతో శంకుస్థాపన కార్య క్రమానికి సర్పంచ్, పాలకవర్గానికి ఆహ్వానం లేకపోవడం, అధికార పార్టీ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే సైతం కనీసం ప్రోటోకాల్ పాటించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పంచాయతీకి ప్రథమ పౌరురాలైన సర్పంచ్ను ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇకనైనా ఐటీసీ అధికారులు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రోటోకాల్ విషయంలో వారి గౌరవాన్ని కాపాడాలని, మున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఐటీసీ యాజమాన్యానికి హితవు పలికారు.

# మధిరలో గ్లాకోమా అవగాహన ర్యాలీ



**మధిర, మార్చి 14 (జనంసాక్షి):**
ప్రపంచ గ్లాకోమా వారోత్సవాల సందర్భంగా (మార్చి 8?14) గ్లాకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మధిర పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ రోడ్ ఫ్లైఓవర్ వరకు జరిగింది.ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ మధిర సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ మధిర ఆప్తాల్మాలజిస్టు డా. రాజశేఖర్, పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ గోవింద్, సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, లంక కొండయ్య పాల్గొన్నారు.రిటైర్డ్ ఆయుష్ వైద్యులు డా. అనంతయ్య, ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది కూడా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్లాకోమా కంటి చూపును నెమ్మదిగా దెబ్బతీసే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా 40 సంవత్సరాల పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏరియా హాస్పిటల్ మధిర సంయుక్తంగా నిర్వహించారు.

## వివరణ

**అన్నపురెడ్డిపల్లి మార్చి 14 (జనంసాక్షి)**


ప్రభుత్వ ట్రాక్టర్ల పై ప్రైవేటు వ్యక్తులు


పెంట్లం గ్రామానికి సంబంధించిన వార్తను కొంతమంది ఇచ్చిన సమాచారంపై ఆధారపడి రాయడం జరిగింది. తరువాత పరిశీలించగా ఆ సమాచారం పూర్తిగా సరైనది కాదని తెలిసింది. సమాచారం లోపం వల్ల అనుకోకుండా ఈ వార్త ప్రచురితమైంది. ఈ విషయం వల్ల గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ సిబ్బందికి ఏవైనా అపార్థాలు కలిగితే విచారిస్తున్నాను. ఎవరినీ తప్పుగా చూపించే ఉద్దేశం లేకుండా వచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని మాత్రమే వార్త రాయడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సమన్యమయలోపం జరగకుండా పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వార్తలు ప్రచురిస్తాను. ఈ విషయాన్ని అందరూ గమనించి అపార్థం చేసుకోకూడదని వినమ్రంగా తెలియజేస్తున్నాను.

# అభివృద్ధి చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ విమర్శలు



**చంద్రుగొండ, మార్చి 14 (జనంసాక్షి):** అశ్వరావుపేట నియోజకవర్గంలో శాసన సభ్యులు జారే ఆది నారాయణ ఎన్నికైన నాటి నుండి గత పది సంవత్స రాలు బి ఆర్ ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధి పనులు అతి తక్కువ కాలంలో చేస్తుండటంతో ఓర్వలికే బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేస్తుందని అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ భక్ష్ విమర్శించారు. శనివారం చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్నటువంటి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై విమర్శలు చేయటం బిఆర్ఎస్ పార్టీకి తగదని ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి వార్వలేకే పనికట్టుకొని చేస్తున్న విమర్శలుగా ఆయన అభివర్ణించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటు నుండి జారి ఆదినారాయణ ఏనాడు ప్రతిపక్ష పార్టీలను విమర్శించిందే లేదని అటువంటి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై విమర్శలు తగవని అన్నారు. అటు విద్య వైద్యం కోసం అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థులకు అటు పేదవారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తున్నటువంటి ఎమ్మెల్యే జారి ఆదినారాయణ లాంటి వారు దొరకటం అరుదని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ఎమ్మెల్యే జారె చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఇస్లావత్ రుక్మిణి మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి నల్లమోతు వెంకటరమణ చిట్టెం శెట్టి మహేష్ ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ బుంగ శ్రీను సయ్యద్ అన్వర్ బడుగు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ముగిసిన ఆల్ ది బెస్ట్ ప్రోగ్రాం



**పి.ఏ.పల్లి,మార్చి 14(జనంసాక్షి)**
ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో సీఎస్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆల్ ది బెస్ట్ ప్రోగ్రాం పది రోజులుగా దేవరకొండ డివిజన్ లోని డిండి, చందంపేట,నేరడుగొమ్ము,కొండమల్లేపల్లి,పి.ఏ.పల్లిమరియు గుడిపల్లి మండలాలలో నిర్విరామంగా కొనసాగి నేడు పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు చల్లటి మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేసి ముగించారు.ఈ సందర్భంగా సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి మాట్లాడుతూ దేవర కొండ డివిజన్ యందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు 10 సంవత్సరాలు చదివిన చదువును ఎలాంటి ఆందోళన చెందకుండా ఆత్మస్థైర్యంతో,ఉపాధ్యాయుల సూచనలతో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.తనవంతుగా ప్రతి విద్యార్థిని,విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్ అందజేస్తూ పదవ తరగతి యందు 10/10 సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఫౌండేషన్ నుంచి పదివేల రూపాయలు ఇస్తానని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా పేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్న సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి ని పి.ఏ.పల్లి మండల విద్యాధికారి ఎ.వెంకటయ్య మరియు గుడిపల్లి మండల విద్యాధికారి శ్రీనయ్యలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాషిపాక రవి, మద్దిమడుగు అచ్యుత్ కుమార్,మదారు శంకర్, ముండ్ల గిరి,తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ (నాని) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నుల పంపిణీ

**పి.ఏ.పల్లి,మార్చి 14(జనంసాక్షి)**
రమేష్ (నాని)ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ సర్పంచ్ మేగావత్ కిషన్ నాయక్ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయంతో కాకుండా ఇష్టంతో పరీక్షలు రాయా లని అన్నారు.తల్లిదండ్రులకు,గురువులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహ అధికారి ముండ్ల లక్ష్మయ్య, రామకృష్ణ, రాజు, రమేష్భౌరాజ్తదితరులు పాల్గొన్నారు.



# సుప్రసిద్ధ కర్ణాటక సంగీత గాయకుడు మోదుమూడి సుధాకర్ రాక



**సూర్యాపేట(జనంసాక్షి):**
కర్ణాటక శాస్త్రీయ సంగీత త్రయం త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు ఈ ముగ్గురిని కర్ణాటక సంగీత త్రయమని అంటారు.నేటి సాయంత్రం జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో సంగీత త్రయం ఆరాధన ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆరాధన ఉత్సవాలలో ప్రముఖ గాయకులు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తమ గానాన్ని వినిపించిన ప్రపంచ ప్రఖ్యాత గాయకులు మోదుమూడి సుధాకర్ తన గానాన్ని వినిపించనున్నారు. వీరి గానాన్ని ప్రత్యక్షంగా విని ఆనందించటం సంగీత ప్రియులు అదృష్టంగా భావిస్తారని సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.కోదాడ పట్టణానికి చెందిన సంగీత గురువులు ఎన్ని రంగాచార్యులు ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవ సభకు సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షత వహించనున్నారు.సంగీత, కళాభిమానులు సకాలంలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నేరేడుచర్ల ( జనంసాక్షి ) :**
హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి, కార్మికులకు, విద్యార్థులకు,పట్టణ ప్రజలకు బిర్యానీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వరరావు 14వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 సంవత్సరం లోకి అడుగు పెట్టిందన్నారు.గత ఎన్నికలలో పవన్ కళ్యాణ్ 100 శాతం స్ట్రైక్ రేట్తో విజయం సాధించి ఉపముఖ్యమంత్రిగా కొనసాగు తున్నారు అని అన్నారు.అదే విధంగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కూడా నేరేడుచర్ల నుండే విజయం సాధించారని అన్నారు.రానున్న రోజుల్లో తెలంగాణ లో అధికారం దిశగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్రరాజు శ్రీను,అనిల్ నాయుడు, లింగయ్య, సాయి, చరణ్, రాకేష్ నాయుడు,గంట సైదులు, నరేందర్, పండు, అఖిల్, గణేష్, వినయ్,భార్గవ్,బద్రి,నజీర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఐరీస్ స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు


**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామలింగేశ్వర స్వామి టెంపుల్ రోడ్డులో గల ఐరీస్ ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యా యులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.డీఈఓగా లక్ష్మిప్రణీత, ఎంఈఓగా జోషితారెడ్డి, హెచ్ఎంగా వర్షిత్ తోపాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రిన్సిపాల్ గా, అధికారులుగా వ్యవహరిస్తూ పాఠశాల నిర్వహణను చేపట్టడంతో వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు బాధ్యతాయుతమైన ప్రవర్తన అలవడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సృజనారెడ్డి, జ్యోతి, భవాని, నవ్య, రాధిక, ఉదయశ్రీ, ఆస్మా, వర్షిణీ, సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పది పరీక్షలు

## ప్రశాంత వాతావరణంలో మొదటి రోజు తెలుగు పరీక్ష



**పెన్ పహాడ్, మార్చి 14 (జనం సాక్షి) :** పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీ ఎస్ లలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 8 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, అనాజిపురం ఆదర్శ పాఠశాల, దోస పహాడ్ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలల్లో విద్యనభ్యసించిన 306 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తుండగా మొదటి రోజు తెలుగు పరీక్షకు అందరు విద్యార్థులు హాజరుకాగా పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు మండల విద్యాధికారి నకిరేకంటి రవి తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలను స్థానిక తహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ సందర్శించి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా వ్రాసుకోవాలని, ఎటువంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడవద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై గోపికృష్ణ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ విధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు, అధికారులు, ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...








## పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛత సైనికులుగా మారాలని సూర్యాపేట మున్సిపాలిటీ 43వ వార్డు కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రాణి రమేష్ అన్నారు. శనివారం ఆ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డులో వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని అన్నారు. తడిచెత్తను కంపోస్టు ఎరువుగా రీసైక్లింగ్ చేయడానికి వీలుగా కూరగాయల వ్యర్థాలను వేరుగా ఇవ్వాలని అన్నారు. చెత్తను డ్రైనేజీ కాలువలు, బహిరంగ ప్రదేశాలలో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడతారని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ యశోద, వార్డు ఆఫీసర్ రవితేజ, జవాన్ శ్రీనివాస్, మిన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**కనగల్లు, మార్చి 14 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమపథకాల ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పగిడిమర్రి సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు కోరారు. శనివారం పగిడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరై నిర్మించుకున్న ఇంటిని లబ్ధిదారుని ఆహ్వానం మేరకు ప్రజాప్రతినిధు లతో కలిసి గృహప్రవేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రజలను సమన్వయ పరుచుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ కోయగూర అంజిరెడ్డి మాజీ సర్పంచ్ లు గోలి నర్సిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మైనర్లకి వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవు : నాంపల్లి సిఐ డి.రాజు



**నాంపల్లి,మార్చి 14 (జనం సాక్షి)** నేటి సమాజంలో ఆధునిక యుగంలో ఎన్నో రంగాలలో ఎన్నో విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్తున్న తరుణంలో,నేటి యువత మంచి పనులతో పాటు వింత పోకడలతో చెడు పనుల్లో కూడా దూసుకెళ్తున్నారు,పాఠశాల ,కాలేజీలలో చదువుతున్న బాలికల వెంటపడుతూ,ద్విచక్ర వాహనాల మీద తిరుగుతూ ద్వంద అర్థాలు వచ్చే డైలాగులు చెప్తూ వారి గ్రామానికి వెళ్ళేదాకా వెంబడించి బాలికలను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయాని దృష్టిలో పెట్టుకొని వీటిని అరికట్టడానికి, ఇలాంటి వారికి ముక్కుతాడు వేయడానికి నాంపల్లి సర్కిల్ సిఐ డి.రాజు ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్ర పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎవరైతే మైనర్లు వాహనాలు నడుతున్నారో,రాష్ డ్రైవింగ్ చేస్తున్నారో వారిని స్టేషన్ తీసుకువెళ్లి వారికి కౌన్సిలింగ్ వారి తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ విధంగా వాహనాలు నడిపిన మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని సిఐ డి.రాజు హెచ్చరించారు. వీరితో పాటు నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కే లింగారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది తెలుగు పరీక్ష

### ఏంఈవో మల్లికార్జున రావు



**నాంపల్లి మార్చి 14 (జనంసాక్షి)** నాంపల్లి మండల కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాగంగా శనివారం తొలి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నాంపల్లి ఎంఈఓ మల్లికార్జునరావు తెలిపారు. నాంపల్లి మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ లో 190 మంది విద్యార్థులు, మోడల్ స్కూల్లో 200 మంది విద్యార్థులు తొలి రోజు 100శాతం మంది విద్యార్థులు హాజరైనారు అని విద్యార్థులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష నిర్వహించిన పాఠశాల సిబ్బందిని, ఇన్విజిలేటర్ లని, ఇంచార్జీ లను అభినందించారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

## 16న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



### కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య

**నూతనకల్ మార్చి14( జనంసాక్షి)** కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, అలాగే 23న హైదరాబాదులోని సెంట్రల్ లేబర్ కమిషనరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య పిలుపునిచ్చారు.

నూతనకల్ మండలంలోని శిల్పకుంటలో ఉన్న మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద ఈ ధర్నాలకు సంబంధించిన గోడపత్రికలను ఐఎఫ్‌టియు సంఘ నాయకత్వం ఆవిష్కరించింది ఈ సందర్భంగా గంట నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మికుల హక్కులను హరించే విధానాన్ని అమలు చేయడం తీవ్ర అన్యాయం అని విమర్శించారు ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానున్న లేబర్ కోడులు కార్మిక వర్గానికి మరణ శాసనంగా మారబోతున్నాయని ఆయన అన్నారు. కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, యాజమాన్యాలతో బేరసారాలు చేసే హక్కు, సమ్మె చేసే హక్కులను నిరాకరిస్తూ ఈ కోడులను రూపొందించడం అన్యాయమని పేర్కొన్నారు.

అలాగే కార్పొరేట్ మరియు మల్టీ నేషనల్ కంపెనీలకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తోందని ఆరోపించారు ప్రస్తుతం అమల్లో ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని క్రమంగా ఎత్తివేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేసే ప్రయత్నం జరుగుతోందని, దీనివల్ల కార్మికులు మరింత వేతన బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు కార్మిక లోకం ఈ లేబర్ కోడుల ప్రమాదాన్ని గుర్తించి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మరియు 23న హైదరాబాదులో జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎల్. రమేష్, ప్రధాన కార్యదర్శి బత్తుల హరికృష్ణ, చంద్రయ్య, గంట సైదులు, కూసు ఉప్పలయ్య, డి. నాగరాజు, జటంగి శేఖర్, కృష్ణ, మల్లయ్య, పరమేశ్, మహేష్, సైదమ్మ, పోలేపాక రమేష్, ఉపేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ పార్క్ అభివృద్ధి చేయాలి: మున్సిపల్ చైర్మన్‌కు వినతి

**భువనగిరి టౌన్, మార్చి 14 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని 34వ వార్డు కిసాన్ నగర్ ప్రాంతంలో ఉన్న చత్రపతి శివాజీ పార్కును అభివృద్ధి చేయాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ సరగడ రాజ్యలక్ష్మి అమర్ మున్సిపల్ చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిసాన్ నగర్, గంజ్ ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, చిన్నారులు విశ్రాంతి తీసుకోవడానికి, ఆటపాటల కోసం ఈ పార్క్ ఒక్కటే అందుబాటులో ఉందన్నారు. అయితే ప్రస్తుతం పార్కులో ఉన్న చిన్నారుల ఆటపరికరాలు పూర్తిగా దెబ్బతిని ఉపయోగించడానికి వీలులేని స్థితిలో ఉన్నాయని తెలిపారు. రాబోయే వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని చిన్నారులు సురక్షితంగా ఆడుకునేలా ఆటపరికరాలను మరమ్మతులు చేయడంతో పాటు కొత్త ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పార్కులో పచ్చదనం (గ్రీనరీ) పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చత్రపతి శివాజీ పార్కును అభివృద్ధి చేసి పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని ఆమె కోరారు.





## గృహ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
గృహ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకు రావాలని గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ కాస అనసూర్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 11 లక్షల మంది గృహ కార్మికులు, సూర్యాపేటలో 2000 పైగా గృహ కార్మికులు ఉన్నారని అన్నారు. వారికి సరైన జీతం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గృహ కార్మిక మహిళలకు సామాజిక భద్రత కూడా లేదని తెలిపారు. గృహ కార్మికులకు సరైన గుర్తింపు, గౌరవంను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గృహ కార్మికులు అందరూ సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులను పంపించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు నీలిమ, ఉపాధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, సెక్రటరీ నిమ్మల దివ్య, జాయింట్ సెక్రెటరీ ఎన్.లక్ష్మి, కోశాధికారి ఎన్.భావన, సభ్యులు నిర్మల, జానకి, అరుణ, ఉప్పమ్మ, ప్రసన్న, ప్రమీల, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



## తాజ్ పూర్ గ్రామనీ లో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఇల్యాస్ మహమ్మద్

**భువనగిరి రూరల్, మార్చి 14 (జనంసాక్షి)**
భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం లో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా యువ నాయకుడు ఇల్యాస్ మహమ్మద్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడా రంజాన్ తోఫా అందజేయడం చాల సంతోషం ఉంది అని తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం లో అందరు నిష్ట తో ఉపవాసం ఉండి భగవంతుని అందరు క్షేమంగా ఉండాలని కోరమన్నారు. ఈ కార్యక్రమం లో ర్యాకల శ్రీను ,సీనియర్ మైనారిటీ నాయకులు షరీఫ్, గ్రామ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు,మజీద్ కమిటీ ప్రెసిడెంట్ అహ్మద్,కాంగ్రెస్ నాయకులు జుబైర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఈపీఎఫ్ ను రద్దుచేసి జిపిఎఫ్ గా మార్చాలని వినతి**

**సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపిన ప్రభుత్వ విప్ ఐలయ్య**



**యాదగిరిగుట్ట,మార్చి 14 (జనంసాక్షి)**
ఈపిఎఫ్ నుండి జీపీఎఫ్ కు మార్పు విషయంలో 1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ పి ఎఫ్ విధానంలో ఉండడం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. ముఖ్యంగా పదవీ విరమణ అనంతరం నిరంతర పెన్షన్ సౌకర్యం లేకపోవడం వల్ల కార్మికులు మరియు వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని వివరించారు. అలాగే వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు కూడా అధికమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగికి ఉండాల్సిన హక్కు అని కార్మికులు తెలిపారు. 1999 నుండి 2003 మధ్యకాలంలో నియమితులైన విద్యుత్ ఉద్యోగులను ఈ పి ఎఫ్ విధానం నుండి జీపీఎఫ్ విధానానికి మార్చి, వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అంశాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం వద్ద ప్రస్తావించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1104 జిల్లా అధ్యక్షులు పడిగం యాదగిరి , మీర్జా షకీల్ బేగ్, టి. రమేష్ రెడ్డి, బొట్ల రాజేశ్వర్, గుమ్మడి ఆంజనేయులు, బండపల్లి ఆంజనేయులు, బాబురావు, నానచర్ల నరసింహ, రాజమల్లయ్య, సత్తయ్య, ఉప్పలయ్య, కే. శ్రీనివాస్ మరియు విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ పాల్గొన్నారు.



## ముస్లిం సోదర సోదరీమణులకు
# రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

**భువనగిరి టౌన్, మార్చి 14 (జనంసాక్షి)**
రంజాన్ పండుగను పురస్కరించుకొని భువనగిరి పట్టణంలోని 20వ వార్డులో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. స్థానిక కౌన్సిలర్ హేమలత జగన్మోహన్ స్వంత నిధులతో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు.
దివంగత కాంగ్రెస్ నాయకుడు కీర్తిశేషులు హస్మతుల్లా షా జ్ఞాపకార్థంగా ఈ రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన కుమారుడు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముల్తానీ షా (ముత్తు) చేతుల మీదుగా కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల మధ్య ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించే కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఆవుల వినోద్, నరాల ఎట్టయ్య, టెంపుల్ చైర్మన్ చాగంటి సురేష్, ధర్మకర్త పల్లెపాటి రామాంజనేయులు, సోమ రవీందర్ రెడ్డి, దోప్ప హరికృష్ణ, కర్తల జగన్, మహమ్మద్ అక్బర్, యాట ప్రసాద్, ఉబేద్, సద్దాం, భీష్మ యూత్ సభ్యులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనతోనే ప్రాంతీయ అభివృద్ధి
### నల్లమోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ (మార్చి 14) జనంసాక్షి:**
స్థానికంగా పరిశ్రమలు పెట్టినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందని బిఆర్ స్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శనివారం నాడు మిర్యాలగూడ మండలం ఆలగడప శివారులో అలగడప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ ప్రారంభించిన నూతన రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా అయన మిల్లులోని అత్యాధునిక యంత్రాలను పరిశీలించి, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి ఇలాంటి పరిశ్రమలు,రైస్ మిల్లులను స్థాపించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో నిర్మించిన రైస్ మిల్లు ద్వారా స్థానిక రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించడమే కాకుండా, త్వరితగతిన మిల్లింగ్ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వెలిశెట్టి రామకృష్ణ, పణికుమార్ స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు మిల్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలతోనే ప్రజల ఆరోగ్యం సాధ్యం

## ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 22వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం




**భువనగిరి టౌన్, మార్చి 14 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా భువనగిరి పట్టణంలోని 22వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి, చెట్లను కత్తిరించి, మురికికాలువలను శుభ్రం చేయించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవల వల్లే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యాయని, ఇకపై వార్డు అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దూరదృష్టి కలిగిన నాయకుడని, ఆయన ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టణంలో కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ వంటి ప్రజాప్రతినిధులు విద్యావంతులు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు బింగి నరేష్, తుమ్మేటి పాండు, పాల్తియా వెంకటేష్, బొంతల నర్సింహా, సరిగడ అమర్, నాయకులు సళ్ళ కిషోర్, బట్టు మహేందర్, భుషపాక బిక్షపతి, భుషపాక శివతేజ, సంతోష్, కోళ్ల ప్రవీణ్, ఇటుకల మహేష్, మనీష్, పడిగల మణి, ఉమా మహేష్, కోళ్ల సాయి, జవాన్ బర్రె శ్రీధర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.